www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 17 డిసెంబర్ 2025

5

అన్నమయ్య



పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెసి

ప్రజాశక్తి-రాయచోటి: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్య క్రమానికి సంబంధించిన 'ప్రతిసారి రెండు చుక్కలు..పోలియోపై నిరంతర విజయం' అనే పోస్టర్ను జెసి ఆదర్శ్ రాజేంద్రన్ ఆవిష్కరించారు. ఐదేళ్లలోపు ఉన్న పిల్లలందరికీ నోటి పోలియో వ్యాక్సిన్ ఉచితంగా అందజేస్తారని వివరించారు. పల్స్ పోలియో ప్రత్యేకంగా నిర్మూలించే రోగనిరోధక డ్రైవ్ ద్వారా వ్యాక్సినేషన్ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు, సమాజ సంస్థల సమన్వయంతో పనిచేస్తూ వలస కుటుంబాలు, చేరుకోవడానికి కష్టమైన ప్రాంతాల్లోని పిల్లలకు సైతం వ్యాక్సిన్ అందేలా గరిష్ట కవరేజ్ సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 21 అర్హులైన ప్రతి పిల్లవాడిని సమీపంలోని పల్స్ పోలియో బూత్కు తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించి, దేశాన్ని పోలియో రహితంగా ఉంచడంలో తల్లిదండ్రులు, సంరక్షకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ లక్ష్మీనరసయ్య, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జి.ఉషశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సా..గుతున్న రబీ

కడపలో 1,90,488, అన్నమయ్యలో 24,960 ఎకరాల్లో విత్తనం

నెలాఖరుకు నాటికి ముగియనున్న సీజన్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాల్లో మరో 15 రోజుల్లో రబీ సీజన్ ముగియనుంది. 2025-26 రబీ సీజన్లోని అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మాసాల్లో నెలకొన్న తుపాన్ల కారణంగా కడప జిల్లాలో 55.17 శాతం, అన్నమయ్య జిల్లాలో 36.11శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటల సాగుకు నోచుకుంది. కడపలో 44.83 శాతం విస్తీర్ణం, అన్నమయ్యలో 64.89 శాతం విస్తీర్ణంలో పంటలు సాగు చేయాల్సిఉంది. ఈ ఏడాది రబీ సీజన్ ముగింపునకు గల 15 రోజుల వ్యవధిలో కడపలో 44.83 శాతం విస్తీర్ణం, అన్నమయ్యలో 64 శాతం విస్తీర్ణంలో పంటలు సాగు కావడంపై ఉభయ జిల్లా వ్యవసాయశాఖల సాగు లక్ష్యాలు ఆధారపడి ఉన్నాయని చెప్పవచ్చు.



ఉభయ జిల్లాల్లో రబీ సీజన్ ఊగిసలాడుతోంది. 2025-26 రబీలో కడప జిల్లాలో 3,45,296 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 1,12,634 ఎకరాలు వెరసి 4,57,930 ఎకరాల్లో పంటలు సాగు చేయాల్సి ఉంది. ఉభయ జిల్లా వ్యవసాయశాఖలు ప్రణాళికల్ని రూపొందించుకున్నాయి. రబీ సీజన్ ఆరంభ నెలైన అక్టోబర్ ఒకటి నుంచి డిసెంబర్ ఒకటి వరకు పంటలు సాగు చేయాల్సి ఉంది. డిసెంబర్ 15 నాటికి కడప జిల్లాలో 1,90,488 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 24,960 ఎకరాల్లోనే విత్తనం పడింది. ఉభయ జిల్లాల్లో 2,15,178 ఎకరాల్లోనే విత్తనం పడింది. ఇంకెన్నట మరో 2,42,752 ఎకరాల్లో విత్తనం పడాల్సి ఉంది. గతేడాదితో పరిశీలిస్తే సగటున 1,90,488 ఎకరాల్లో విత్తనం పడింది. ఇంకెన్నట గతేడాదితో పోలిస్తే 58,883 ఎకరాల్లో వెనుక బడడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ మాసం వరకు విత్తనం పడే అవకాశం ఉన్నప్పటికీ లక్ష్యాన్ని చేరుకోవడంపై సందేహం నెల కొంది.

జులై, అక్టోబర్లలో లోటు

రబీ సీజన్లో జులై, అక్టోబర్ మాసాల్లో లోటు వర్షపాతం నమోదైంది. జులైలో 96.7 మి.మీ నమోదు కావాల్సి ఉండగా -38 మి.మీ నమోదైంది. ఇంకెన్నట సుమారు 59 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. అన్నమయ్య జిల్లాలో అక్టోబర్లో 109.2 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా -36.3 మి.మీ తక్కువ వర్షపాతం నమోదు కావడం గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తోంది. అక్టోబర్ ఒకటి నుంచి నవంబర్, డిసెంబర్ రెండవ వారం వరకు తుపాన్ ప్రభావం కారణంగా ఆశాజనకంగా వర్షపాతం నమోదైన సంగతి తెలిసిందే. ఫలితంగా రబీ సీజన్ అంతమాత్రంగా సాగుతోంది.

బుడ్డశనగ సాగులో కోత!

జిల్లాలో రబీలో ప్రధాన ఆహారపు పంట బుడ్డశనగ, ఇటువంటి ప్రాధాన్య పంట సాగులో గణనీయంగా తగ్గదల కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 2,03,184 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా, 1,67,051 ఎకరాల్లోనే విత్తనం పడింది. ఇంకెన్నట మిగిలిన 36,133 ఎకరాల్లో విత్తనం పడని పరిస్థితి కనిపిస్తోంది. మిగిలిన సాగు విస్తీర్ణంలో కొర్రలు, అరికెలు, సోములు, వరిగ, ఊదలు, జొన్న, రాగి సాగుకు మరలిపోతుందా లేదా బీడుగానే దర్శనమిస్తుందా అనే చూడాల్సిన పరిస్థితి దాపురించింది.

రబీ లక్ష్యాన్ని అధిగమిస్తాం

రబీ సాగు లక్ష్యాన్ని అధిగమిస్తాం. నేటికి 55 శాతం విస్తీర్ణంలో విత్తనం పడింది. మిగిలిన 45 శాతంలో పంటలు సాగు కావాల్సి ఉంది. ఇంకా 15 రోజుల వరకు సాగు ఊపందుకునే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమిస్తాం.

- చంద్రానాయక్, అగ్రికల్చర్ డిఎఒ కడప.

అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తాం : మంత్రి



అంగన్వాడీలకు ఫోన్లు పంపిణీ చేస్తున్న మంత్రి రాంప్రసాద్రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లకు 5జి ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీని జోడించాలన్న లక్ష్యంతో పిల్లల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే అన్ని విభాగాలను కంప్యూటర్కు అనుసంధానం చేశారని చెప్పారు. రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు 5జి మొబైల్ ఫోన్స్ అందజేస్తున్నారని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో 2270 మంది అంగన్వాడీ కార్యకర్తలకు 5జి మొబైల్ ఫోన్స్ను అందజేశామని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు మొదలయ్యేది అంగన్వాడీ కేంద్రాల నుంచే అని పిల్లలకు, తల్లులకు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే తమ లక్ష్యం అని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ హైమావతి, సిడిపిఒలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం..

ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడమే ప్రధాన బాధ్యత అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రాంప్రసాద్రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, అభ్యర్థనలు స్వయంగా విని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడం తన ప్రధాన బాధ్యత అని మంత్రి అన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

సమస్యల పరిష్కారంలో పాలకులు అలసత్వం వహిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డిబాబు, జిల్లా అధ్యక్షుడు సి.వి.సుబ్బారెడ్డి అన్నారు. మంగళ వారం పట్టణంలోని జిల్లా సహకార అధికారి కార్యాలయం ఎదుట సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగస్తుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. 36 జిఒను అమలు పరిచి 2019, 24



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

తాలూకా పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేసి అప్పటివరకు మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాటిటి సీలింగ్ను తొలగించి చట్ట ప్రకారం ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాల న్నారు. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలను అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షల పైబడి ఆరోగ్య బీమా చేయించాలన్నారు. ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వాలన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం జిల్లా సహకార శాఖ అధికారి గురుమూర్తికి ఈ వేరొక వినతిపత్రంను సమర్పించారు. కార్యక్రమంలో సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర నేతలు సాబ్ జాన్, ఆంజనేయులు, జిల్లా నేతలు పప్పు హరినాద్రెడ్డి, ఆంజనేయులురెడ్డి, కరుణాకర్రెడ్డి, వెంకట రమణతో పాటు జిల్లాలోని 46 సంఘాల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో 'మిట్స్'కు గుర్తింపు

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లి సమీపంలోని మిట్స్ కాలేజ్కు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన టాప్-20 కళాశాలగా గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు. ఎన్పిటిఇఎల్ వారు కళాశాలకు ఎఎఎ రేటింగ్ మంజూరు చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్పి టిఇఎల్ సంస్థ ఆధ్వర్యంలో జులై-డిసెంబర్ 2025 సెషన్లో నిర్వహించిన ఆన్లైన్ పరీక్షల్లో మిట్స్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మొత్తం 9,224 సర్టిఫికెట్ కోర్సులకు హాజరయ్యారు. వీరిలో 7,155 మంది ప్రతిభ కనబ రిచి జాతీయ స్థాయి ఎన్పిటిఇఎల్ సర్టిఫికెట్లను సాధించారన్నారు. 142 మందికి గోల్డ్ రేటింగ్, 1,419 మందికి సిల్వర్ రేటింగ్, 3,623 మందికి ఎలైట్ రేటింగ్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ అద్భుత ప్రతిభ ఫలితంగా మిట్స్ కళాశాలకు ఎఎఎ రేటింగ్తో పాటు జాతీయ స్థాయిలో 11వ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ లభించి విశేష గుర్తింపు అందిందని పేర్కొన్నారు. కళాశాలకు ఈ ఘన విజయాన్ని అందించిన విద్యార్థులు, అధ్యాపకుల కృషిని మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ ఎన్. ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



మిట్స్ కళాశాల

'ఉపాధి' చట్టాన్ని రద్దు చేసేందుకే కొత్త బిల్లు

- సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు



మాట్లాడుతున్న పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చిందని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ బిల్లు స్థానంలో ప్రతిపాదిస్తున్న కేంద్రం వికసిత్ భారత్ రోజ్గర్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (విబి-జి ఆర్ఎఎమ్జి) బిల్లు చట్టమైతే, ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు. గ్రామీణ కూలీలకు కొంతవరకైనా అండగా ఉన్న ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చెయ్యబోతుందా? అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఏ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికిపైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా ఉండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుదింపు ఎందుకన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కలిపించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారు. ఇప్పుడు కొత్త బిల్లులో దాన్ని రద్దు చేశారన్నారు. ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించారు. పేర్కొన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు ఆందోళనలు చేపట్టాలని, బిల్లు కాగితాలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడిగా 'సుగవాసి'



సుగవాసి ప్రసాద్బాబు

ప్రజాశక్తి-రాయచోటి

తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబును నియమిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పార్లమెంట్ అధ్యక్షులుగా ఉన్న చమర్తి జగన్మోహన్రాజుకు రాజంపేట అసెంబ్లీ ఇన్ఛార్జిగా నియమించడంతో ఆ స్థానానికి టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు పలువురు దరఖాస్తులు అందజేశారు. ఎంతోమంది పేర్లను పరిశీలించి నప్పటికీ పలు రకాల తర్జనభజన అనంతరం ఎట్టకేలకు టిడిపి అధిష్టానం సుగవాసి ప్రసాద్ బాబుకే అన్నమయ్య జిల్లా పగ్గాలు ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది. తెలుగుదేశం పార్టీలో 30 సంవత్సరాల పాటు చరిత్ర తిరగరాసిన స్వర్గీయ మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ రాయుడు కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు ఇదివరకే టిటిడి పాలకమండలి సభ్యుడిగా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తలలో నాలుకగా వ్యవహరిస్తూ అన్నగారిని వర్గాలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రసాద్ బాబు తాజాగా అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియామకయ్యారు. సుదీర్ఘకాలంగా పార్టీలో కొనసాగుతూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. సామాజిక సమీకరణ పద్ధతిలో ఈ పదవి లభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈయన సోదరుడు సుగవాసి బాలసుబ్రమణ్యం 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీకి పోటీ చేసి ఓడి పోయారు. ఇటీవల వైసిపిలో చేరారు. అన్నమయ్య జిల్లా నూతన టిడిపి అధ్యక్షుడిగా ఎంపికైన సుగవాసి ప్రసాద్ బాబును రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి



కేక్ కట్ చేస్తున్న సుగవాసి ప్రసాద్బాబు

నేతలు, మైనార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి పనిచేస్తామన్నారు. తన పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రసాద్ బాబుకు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమం కావడంతో జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన కార్యాలయానికి వచ్చి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, బాణా సంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి- మదనపల్లె టౌన్

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక బేబి వెల్కమ్ హోమ్లో మెహరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఆశాల జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతర పనిభారం మోస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లు, నర్సులు ఆశాలకు సంబంధం లేని పనులు చేయిస్తూ పెత్తనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుతున్నా దానికి తగ్గట్టుగా సిబ్బంది నియామకం చేయకుండా ఆశాలపై పనిభారం పెంచడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎఎన్ఎంలు చేయాల్సిన సర్వేలను ఆశాల చేత చేయిస్తున్నారని, కొన్ని చోట్ల డాక్టర్ల యాప్లను కూడా ఆశాలే ఫిల్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇది సరైన విధానం కాదని, దీనిపై తగిన ఫోరమ్లో మాట్లాడతామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఆశాలను దూరప్రాంతాల్లో పనిచేయాల్సిందిగా ఒత్తిడి చేయడాన్ని తప్పుపట్టారు. ఆశాల పని పరిస్థితులు మెరుగుపడాలంటే అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారు. లేబర్ కోడ్స్ ద్వారా హక్కులను అణిచి వేస్తున్నారని విమర్శించారు. అన్ని రంగాల్లో ప్రయివేటీకరణను వేగంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు దిశానిర్దేశం చేసేందుకు సిఐటియు జాతీయ మహాసభలు విశాఖపట్టణంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిని జయప్రదం చేయాలని, జనవరి 4న జరిగే ర్యాలీ, బహిరంగ సభల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి హరిశర్మ ప్రసంగించారు. ఆశా నాయకులు జయమ్మ, భాను, మల్లీశ్వరి, పుణ్య, ఝాన్సీ, సావిత్రి పాల్గొన్నారు. జిల్లాలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఆశా వర్కర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

నిజాయితీ చాటుకున్న ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి-రాజంపేట: ఆకేపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎన్.ప్రతాప్ తన నిజాయితీని చాటుకున్నారు. మండల పరిధిలోని డిబిఎన్ పల్లెకు చెందిన టి.హరికృష్ణ, రేణుక దంపతులు మంగళవారం రాజంపేట రైల్వేస్టేషన్కు వెళ్లి ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి ప్రయాణ హడావిడిలో మోటార్ సైకిల్ హ్యాండిల్కు బ్యాగు తగిలించి రైలు ఎక్కారు. ఆ బ్యాగులో రూ.10 వేలు నగదు, మొబైల్ ఫోన్ ఉన్నాయని, రైలు రేణిగుంటకు చేరుకోగానే బ్యాగు గుర్తొచ్చి మరలా రాజంపేటకు తిరిగి వచ్చి చూస్తే మోటారు సైకిల్కు బ్యాగు లేకపోవడంతో ఆందోళన చెందారు. ఇంతలో బైకు సంచిలో మీ బ్యాగు, వస్తువులు మావద్ద జాగ్రత్తగా ఉన్నాయి.. ఆందోళన చెందకండని రాసిన తెల్ల కాగితం కనపడగానే ఊపిరి పీల్చుకున్నారు. ఎవరి కంటైనా పడితే దొంగలిస్తారన్న అనుమానంతో ఆ ఉపాధ్యాయుడు బ్యాగు తీసుకుని బాధితులు ఆందోళన చెందకుండా కాగితంలో రాసి ఉంచారు. అనంతరం బ్యాగు, మొబైల్, నగదును బాధితులకు అందజేశారు. బాధితులు ఉపాధ్యాయుడు ప్రతాప్కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్టియు నాయకులు వై.సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

అలరించిన అంబేద్కర్ నాటకం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: భారతీయ అంబేద్కర్ సేన 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం మదనపల్లెలోని సిఎస్ఐ కమ్యూనిటీలో రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ జీవిత చరిత్రపై రూపొందించిన సంఘం శరణం గాచ్ఛామి నృత్య, గేయ నాటికను ప్రదర్శించారు. భారతీయ అంబేద్కర్ సేన సౌజన్యంతో, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారు నాటిక ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన బాస్ ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్బాషా, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వీరు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మొండెం ప్రభాకర్, హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు శంషేర్, బాస్ కేంద్ర కమిటీ సభ్యులు కె.వి.రమణలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ప్రారంభించారు. నాటికలోని నటీ నటులు జగ్గరాజు, సురేష్, రిజ్వానా బేగం, ప్రశాంత్, దివ్య, కావ్య, వినోద్బాస్ నాయకులు శాలువాలతో పూల మాలలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గంగిరెడ్డి, ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకటాచలపతి, కర్ణాటక డిఎస్ఎస్ నాయకుడు మునివెంకటప్ప, పోర్డు లలితమ్మ, చైతన్య సొసైటీ కవితా రాణి లతోపాటు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, కోనేటి దివాకర్, మం చూరి మారెప్ప, సొన్నికంటి రెడ్డెప్ప, జి.వి. రమణ, రాయల్ సూరీ, కె.టి.శేఖర్, శశిధర్, గంగాధర్, రెడ్డిప్రసాద్, బండకోట రవి, దేగాని రమణ పాల్గొన్నారు.



అంబేద్కర్ నాటకంలో ఓ సన్నివేశం

విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-పీలేరు: విభిన్నప్రతిభావంతుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమార్రెడ్డి తెలిపారు. పీలేరు నియోజకవర్గ స్థాయిలో మంగళవారం స్థానిక వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆవరణంలో, భారత ప్రభుత్వం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ, అలిమ్కో సహకారంతో అర్హులైన విభిన్నప్రతిభావంతులకు వివిధ రకాల పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం ఆలిమ్కో సహకారంతో అర్హులైన 222 మంది విభిన్నప్రతిభావంతులను ఏంపిక చేసి, వారికి రూ.40 లక్షలు విలువ చేసే 716 బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, వాకింగ్ స్టిక్స్, తదితర పరికరాలను పంపిణీ చేశామన్నారు. 2026 ఫిబ్రవరిలో మరో రూ.70 లక్షల ఖర్చుతో వీరికి మరిన్ని పరికరాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీలేరు, కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్లు పురం రామమూర్తి, మాలతి, పీలేరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్రెడ్డి, పశువులేటి లక్ష్మీకర, పోలిశెట్టి సురేంద్ర, మాజీ అధ్యక్షులు అమర్నాథ్రెడ్డి, టిడిపి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు కోటపల్లి బాబురెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకుడు కలప రవి, ఇతర నాయకులతోపాటు ఎంపిడిఒ శివశంకర్, తహశీల్దారు శివకుమార్, కెవిపల్లి, కలకడ, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించేది సైన్స్

ప్రజాశక్తి-రాజంపేట: మానవుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేది సైన్స్ అని ప్రధానోపాధ్యాయులు కె.భారతి అన్నారు. కొత్తబోయినపల్లి పిఎంశ్రీ ఎస్జెఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించారని, విద్యార్థులను చూస్తూ ఉంటే బాల శాస్త్రవేత్తలుగా కనిపిస్తున్నారని పేర్కొన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు బి.శేషగిరి, అనిల్ కుమార్, ఎన్.రాజయ్య, మధురవాణి ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్ను వీక్షించి, చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పారా శ్రీరాములు, ఎస్వీ రామరాజు, శివప్రసాద్ గౌడ్, చెన్న కేశవులు, విజయ బాస్కర్, అమరావతి, దార్ల శ్రీనివాసులుఆచారి, ప్రశాంత్ పాల్గొన్నారు.

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: ఆంధ్రప్రదేశ్లో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను సమర్థ వంతంగా చేర్చడం కోసం ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను నిర్వహిస్తోందని డివిజనల్ అభివృద్ధి అధికారి అమర్నాథ్రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్ఒలు, ఎఎన్ఎంలు, అగ్రికల్చరల్, హార్టికల్చరల్, అసిస్టెంట్ సర్వేయర్లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల జిఎస్డబ్ల్యూఎస్ అధికారి తిరుపాల్ నాయక్, ఏవో మస్తాన్ వల్లి, మాస్టర్ ట్రైనర్ మౌలా పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** మండలంలోని యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో నమోదు చేయాల్సిన వివరాలు సమగ్రంగా ఉండాలని ఎంపిడిఒ మనోహర రాజు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వివిధశాఖల అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడకు చెందిన టిఒటిలు మణికంఠ, శివరామరాజు హాజరై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఏ విధమైన సమాచారం సేకరించాలో వివరించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలకు సంబంధించిన సమాచారం ఒకే సారి సేకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించి కోరారు. కార్యక్రమంలో మండల సచివాలయాల అధికారి మురళీకృష్ణ, డిప్యూటీ ఎంపిడిఒ సుధాకర్రెడ్డి పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పీలేరు: సిఐటియు జాతీయ మహాసభలు విజయవంతం చేద్దామని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య తెలిపారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పీలేరు యూనియన్ అధ్యక్షులు బివి రమణ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంట్రామయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో 1970లో కలకత్తాలో మొట్టమొదట మే30న కార్మిక హక్కుల కోసం పోరాడే సంఘంగా ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకరణలకు వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక చట్టాలు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడి సాధించిన 8 గంటల పని హక్కు కోసం, ఎర్రజెండా, అండగా సోషలిజం లక్ష్యంగా సరళీకరణకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా సిఐటియు పోరాటాలు సాగిస్తోం దన్నారు. అదే స్ఫూర్తితో విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు చిట్టెమ్మ, రాధా రాణి, రెడ్డి రాజేశ్వరి, శాంతకుమారి, గురు, భాస్కర, అశోక్, నజీర్, భాను, వెంకటరమణ, సంధ్యారాణి, సరోజ, తులసి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు, వాహనదారులు సహకరించాలని సిఐ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జ్యోతిచౌక్‌లో దుకాణాలకు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలకు వెళ్లే ప్రజలు రోడ్లపైన వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు. దుకాణదారులు పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలోనే వాహనాలు నిలపాలన్నారు. ఇప్పటికే పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అనేక చర్యలు చేపట్టామన్నారు. పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, విచ్చల విడిగా వాహనాలు పార్కింగ్ చేస్తే జరిమానాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వైసిపి నాయకులకు 'గడికోట' పరామర్శ

ప్రజాశక్తి-రామాపురం: మండల పరిధిలోని గోపగుడిపల్లి మాజీ సర్పంచ్ ముంగర సుబ్బ య్యను వైసిపి ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల బాత్‌రూంలో జారిపడి గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వృద్ధాప్యంలో ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలోని నాయకులు కార్యకర్తలను పేరు పేరునా పలకరిస్తూ పర్యటించారు. ఆయన వెంట జడ్‌పిటిసి మాసన వెంకట రమణ, వైసిపి యువజన విభాగం కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి, డివి ఎంపి మాజీ సభ్యుడు సగినాల శివశంకర్, మాజీ ఎంపిటిసి మడక రాజా, పందిళ్ళపల్లి బలరామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

'హెచ్‌ఎంఎం'లో సెమి క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు: పట్టణంలోని హెచ్‌ఎంఎం హైస్కూల్‌లో మంగళవారం కరస్పాం డెంట్ దేవ సుందరం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవసుందరం మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాల టీచర్ ట్రైనింగ్ స్కూల్‌గా ఉండేదని అన్నారు. అనంతరం హెచ్‌ఎంఎం ఉన్నత పాఠశాలగా మారిందని తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారని, మరి కొంతమంది ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని అన్నారు. ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుతున్న సమయంలో పూర్వ విద్యార్థి ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు ఆర్థిక సహాయం అందించి పాఠశాల పై కప్పు వేయించి పాఠశాలను నిలబెట్టారని అని అన్నారు. క్రిస్టియన్ సంఘ సభ్యులు బత్తిన విజయ్ కుమార్, బిషప్ మైకేల్‌బాబు, ఎడ్యుకేషన్ చైర్మన్ కే జ్ఞానప్రకాష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మల్లయ్య, శివశం కర్‌రాజు, ఎం.వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు, పి.ప్రసాద్, ఉపాధ్యాయులు రాధ, కళ్యాణ్, వందు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మదనపల్లి టౌన్: మదనపల్లి మండల యుటిఎఫ్ కార్యవర్గ ఎన్నిక జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. గౌరవాధ్యక్షులుగా బి.లక్ష్మీపతి, అధ్యక్షులుగా డి.ఆర్.నాగభూషణం నాయుడు, ప్రధాన కార్య దర్శిగా కె.విజయ్‌కుమార్, మహిళా సహా ధ్యక్షు లుగా శివగంగ, సహాధ్యక్షులుగా ఇమ్రాన్‌బాషా, ఆర్థిక కార్యదర్శిగా నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు హేమలత, జిల్లా కార్యదర్శి పురంవెంకటరమణ, డివిజన్ కన్వీనర్ ఎగిటిండి సుధాకర్ హాజర య్యారు. నూతన కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. 21న పీలేరులో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు.

సబ్సిడీ పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-వీరబల్లి: పశుపోషకులకు 50శాతం రాయితీపై పశువుల దాణాను రైతు సేవా కేంద్రంలో మంగళవారం టిడిపి మండల అధ్యక్షుడు భాను గోపాల్‌రాజు, పశువైద్యాధికారి గణేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ మండలంలోని నాలుగు పంచాయతీలకు 340 బ్యాగులు వచ్చాయన్నారు. వీరబల్లి పంచా యతీకి 80, వంగిమళ్లకు 80, పెద్దివీడుకు 100, సోమవరంకు 80 దాణా బ్యాగులు పంపిణీ చేశామన్నారు. మిగతా పంచాయతీలకు ఒక వారంలో వస్తాయన్నారు. భానుగోపాల్‌రాజు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వరంగా అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు పోషకులు 50 శాతం రాయితీపై ప్రభుత్వం ఇస్తున్న పశువుల దాణాను సద్విని యోగపరు చుకొని పాడి పరిశ్రమను వృద్ధి చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తోందన్నారు. సిఎం చంద్రబాబు రైతులకు అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ అందిస్తున్న సహా -రాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజని యులు, క్లస్టర్ ఇన్‌ఛార్జి చలపతి, కో-కన్వీనర్ రమేష్, సోషల్ మీడియా డైరెక్టర్ విశ్వనాథరెడ్డి, మాజీసర్పంచ్ మల్లికార్జున, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ విజయవంతం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట: మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సిఎం వై.ఎస్. జగన్ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమం రాయచోటిలో నిర్వహించిన దిగ్విజయం చేసిన ప్రజలకు, వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకా నాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటిలో జరిగిన కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి,తంబళ్లపల్లి ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి బాలి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా పూర్తిచేసామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్, పిటిఎం బూత్ కమిటీ అధ్యక్షుడు కె.మంజునాథ్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు సురేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ కల్యాణ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిఖర్ చిన్నికృష్ణ పాల్గొన్నారు.


ఆదర్శ ఉద్యోగులకు అభినందనలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: మదనపల్లి-2 డిపో మెయిన్ గేటు వద్ద డిపో మేనేజర్ అమరనాథ్ ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ, గేట్ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. మదనపల్లె-2 డిపోలో ఐటిఐ, కెఎంపిఎల్ పెంచాలని, జీరో ఫెయిల్యూర్ ఉండేలా చూడాలన్నారు.డిపోలో పనిచేసే ఆదర్శ ఉద్యోగులను ప్రసంశా ప్రత్రాలు అందజేసి అభినందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని డ్రైవర్లు కండక్టర్లు బాధ్యతగా, ప్రభుత్వానికి, ఆర్టీసీకి సహకరిస్తూ డిపోకు మంచి పేరు తేవాలన్నారు. ఈ నెల 20 నుండి జరిగే డోర్ డెలివరీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

చెత్త దిబ్బలను తొలగించండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: మండలంలోని యనమలవారిపల్లెలో ఇళ్ల మధ్యలో చెత్త దిబ్బలు తొలగించాలని గ్రామస్తులు మంగళవారం కలెక్టర్ నిషాంత్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. చెత్త దిబ్బల వల్ల పేడ పురుగులు, దోమలు వ్యాప్తి చెంది స్వైర విహారం చేస్తున్నాయన్నారు. దీనివల్ల తాము తరచూ జ్వరాల బారిన పడుతున్నామని తెలిపారు. మదనపల్లి ఎంపిడిఒకు పలుమార్లు ఫిర్యాదు చేసి, సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినా, వారు పట్టించుకోలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కనీసం కలెక్టరైనా స్పందించి జ్వరాలకు నిలయమైన పేడదిబ్బలు, చెత్త దిబ్బలను ఇళ్ల మధ్య

జిల్లా కేంద్రం సాధనే అంతిమ లక్ష్యం : జెఎసి



రాజంపేటలో రిలే నిరాహార దీక్షలో జెఎసి సభ్యులు

ప్రజాశక్తి-రాజంపేట

జిల్లా కేంద్రం సాధనే అంతిమ లక్ష్యమని టిడిపి మండల అధ్య క్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ మండలాధ్యక్షులు బాపనయ్య నాయుడు తెలిపారు. జిల్లా కేంద్రం సాధన కోసం జెఎసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలలోకూచివారిపల్లె, డిబిఎన్ పల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట ను జిల్లా కేంద్రంగా చేస్తామని సిఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబె ట్టుకో వాలని కోరారు. చారిత్రకంగా, భౌగోళికంగా, నైసర్గికంగా అన్ని అర్హతలు కలిగిన రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు ఉద్య మాలు ఆగవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూచివారిపల్లె టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నాగినేని దివాకర్ నాయుడు, నాగినేని నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ, మానవహారం

రాజంపేట జిల్లా సాధన సమితికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల, సరస్వతీ విద్యా మందిరం, శిరిడి సాయి రెయిన్‌బో స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద నుంచి పాత బస్టాండు కూడలి వరకు ర్యాలీగా చేరుకుని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. పాత బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడి జిల్లా కేంద్రం కోసం నినాదాలు చేశారు.**రైల్వేకోడూరు :**అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటిం చాలంటూ ఇజెఎసి, జెఎసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, ర్యాలీలు కొనసా గుతున్నాయి. మంగళవారం పట్టణంలోని నాయి బ్రాహ్మణులు రిలే నిరాహార దీక్ష చేపట్టగా ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాల ఆధ్వర్యంలో విద్యా ర్థులు ప్రిన్సిపల్, కరెస్పాండెంట్లు, జెఎసి నాయకులు భారీర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ ముత్యాల పెంచలయ్య ఎస్ఎన్ శ్రీనివాసులు, చంగల్ రాజు, కరస్పాండెంట్లు ఎంవి. కుమార్, కె.చంగల్ రాజు, నరసింహారెడ్డి, తులసి, రామకృష్ణారెడ్డి, గోపీ నాథ్, శ్రీనివాసరాజు, డాక్టర్ ప్రదీప్, మదన్మోహన్, జెఎసి నాయకులు టి.నా గేంద్ర, ఎస్ రవికుమార్‌రాజు పాల్గొన్నారు. **పుల్లంపేట:** అన్నమయ్య జన్మస్థలం రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని గత కొద్దిరోజులుగా రాజంపేటలో నిర్వహిస్తున్న దీక్షలో భాగంగా పుల్లంపేట మండల టిడిపి ఇన్‌ఛార్జి కాకర్ల చంద్రశేఖర్‌నాయుడు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలి పారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయ కుండా నీటి వసతి లేని రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించిన అప్పటి సిఎం జగన్ అన్యాయం చేశారన్నారు. రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి రాజంపేట పట్టణానికి తీరని ద్రోహం చేశార న్నారు. సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజంపేట ప్రజల మనోభా వాలను దెబ్బ తినకుండా రాజంపేటను వెంటనే జిల్లా కేంద్రంగా ప్రకటిం చాల ని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైల్వేకోడూరులో ర్యాలీ చేస్తున్న జెఎసి నాయకులు

రూ.4.5 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభం : ఇఇ



నిమ్మనపల్లె- మదనపల్లె రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఆర్‌అండ్‌బి అధికారులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల ప్రజలకు ఇన్నాళ్లు శాపంగా ఉన్న నిమ్మనపల్లె- మద నపల్లె రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంతో ఈ రోడ్డు ప్రజలకు స్వర్గధామంగా రూపుదిద్దుకోబోతున్నాది. గతంలో ఈ రోడ్డుపై ప్రజలు ప్రయా ణించాలంటే అవస్థలు పడుతూ అనారోగ్యానికి గురయ్యేవారు, ప్రమాదాల జరిగి ప్రాణాలను సైతం పోగొట్టు కున్న సంఘటనలు కోకోల్లలుగా ఉన్నాయి. ప్రజల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభు త్వం మదనపల్లి నియోజ కవర్గంలో రోడ్ల అభివృద్ధికి 18 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయగా, అందులో నిమ్మనపల్లె -మదనపల్లె రోడ్డు పనులకు రూ.4.5 కోట్లను కేటాయించింది. మంగళవారం ఆర్ అండ్ బి ఇఇ అరవింద దేవి, డిఇఇ సూర్య నారాయణరెడ్డితో కలిసి కాంట్రాక్టర్ గురవారెడ్డి చేత చల్లావారిపల్లె వద్ద రోడ్డు రెన్యువల్ పనులను ప్రారంభించారు. రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పరి శీలించారు. ఈ సందర్భంగా ఇఇ అరవిందదేవి మాట్లాడుతూ మండలం లోని ప్రజలు మదనపల్లెకు రాకపోకలు కొనసాగించాలంటే గతంలో తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారని, వారి సమస్యలను గుర్తించి రవాణా సౌకర్య మును మెరుగుపరచడానికి ప్రభు త్వం చర్యలు తీసుకుందన్నారు. నిమ్మ నపల్లె-మదనపల్లె రోడ్డు మార్గాన్ని 18 కిలోమీటర్ల మేర బాగు చేయడానికి రెన్యువల్ పనులకై రాష్ట్ర ప్రభుత్వం రూ.4.5 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో తాము త్వరితగతిన పనులను ప్రారంభించామని వివరించారు. రోడ్డు నిర్మాణ పనులలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో పనులను చేపడుతున్నట్లు తెలిపారు. రైతు లు కూడా బాధ్యతగా వ్యవ హరిస్తూ రోడ్లకు గోతులు తీయకుండా ఉండాల న్నారు. రోడ్డు పై ప్రజల సురక్షిత ప్రయా ణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నిమ్మనపల్లె -మదనపల్లె రోడ్డు పనులను ఆర్అం డ్‌బి అధికారులు ప్రారంభించడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్ర మం లో ఆర్‌అండ్‌బి డిఇఇ సూర్యనారాయణరెడ్డి, కాంట్రాక్టర్ గురవారెడ్డి పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు

ప్రజాశక్తి - మదనపల్లి టౌన్ : స్క్రబ్ టైఫస్ వ్యాధి అంటువ్యాధి కాదని ఈ వ్యాదిపై ప్రజలు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్‌రఫీ సబ్ యూనిట్ అధికారి కళీలుళ్ళాఖాన్ అన్నారు. డిఎంహెచ్‌ఒ ఆదేశాల మేరకు మదనపల్లి రూరల్ పిహెచ్‌సి బొమ్మనిచెర్వు పరిధిలో ఉన్న బాబు కాలనీలో నిర్వహిస్తున్న 104సేవలలో భాగంగా స్థానిక పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్‌రఫీ, మదనపల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి కళీలుళ్ళాఖాన్, ప్రజలకు స్క్రబ్ టైఫస్‌వ్యాధి, డెంగీ జ్వరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ అనేది ఒక చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే వ్యాధి అని పేర్కొన్నారు. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందన్నారు. కాటు వేసిన చోట నల్ల మచ్చ ఏర్పడి తీవ్రమైన జ్వరం వస్తుందన్నారు. తొలిదశలో గుర్తించి చికిత్స పొందాలని లేని యెడల శరీరంలోని ముఖ్య అవయ వాలు గుండె, కిడ్నీ, మెదడు, ఊపిరి తిత్తులు పనిచేయడంలో సమస్య ఏర్పడి ప్రాణం పోయే అవకాశ ముందన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ అనూష, ఆశాకార్యకర్తలు, 104 వాహన సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పెషల్ ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి- కలకడ

పాఠశాలలలో విద్యార్థులకు స్పెషల్ ఆధార క్యాంపులో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ భాను ప్రసాద్ తెలిపారు. మండలంలోని పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నందున, ఆ స్కూల్‌లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సంబంధిత పాఠశాలలకు తీసుకువచ్చి, ఐదు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఆధార్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించినట్లు తెలిపారు. తల్లికి వందనం అమలు కావాలంటే ఆధార్‌లో వేలిముద్రలు తప్పక అప్‌డేట్ చేసు కోవాలన్నారు. స్థానిక ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.ఆధార్ సిబ్బంది పనితీరును పరిశీలించి, సరిగా నమోదు చేయాలని మార్గనిర్దేశం చేశామన్నారు. కార్యక్రమంలో ఆధార్ నమోదు కేంద్రాల సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు కోర్టులో పనిచేస్తున్న న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బిసి పురుషోత్తంరెడ్డి, ఆర్.చంద్రశేఖర్ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ పీలేరు కోర్టులో పనిచేస్తున్న చాలామంది న్యాయవాదులకు సొంత ఇళ్ళు లేక వేలకు వేల రూపాయలు ఇంటి బాడుగలు చెల్లిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారికోసం ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చి అడ్వకేట్స్ కాలనీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను విన్నవించుకొన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అర్హులను గుర్తించి వారి పేర్లు ఇచ్చినట్లయితే అందరికీ న్యాయం చేస్తామని అడ్వకేట్స్ కాలనీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సివి రెడ్డి, యువ న్యాయవాది టిఎల్ వెంకటేష్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

ప్రజాశక్తి- కలకడ :మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వ శక్తి టీం సభ్యులు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించినట్లు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలక దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల జీవితాలు దుర్భమవుతాయన్నారు.శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. మోడల్ స్కూల్‌లో కలకడ పోలీసులు, శక్తి టీం పిల్లలకు చెడు వ్యసనాలు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కంబెల్ల రమేష్ కుమార్, శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ రాజేష్, కానిస్టేబుళ్ల సుధా, శోభ, దుర్గ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి మహాధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీచందు మాట్లా డుతూ తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జయలలిత, బిఎస్‌పి వ్యవస్థా పకులు కాన్సీరాం గతంలో పెద్ద ఎత్తున జంతర్ మంతర్ వద్ద ఎన్నో పోరా టాలు చేశారని, వారి పోరాటాన్ని ఇంకా కొనసాగించడం బిసి ఉద్యమాన్ని, హక్కులకోసం ఇంకా నడిపించడం విచారకరమన్నారు. మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు 33 శాతం సబ్ కోటా, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు, హైకోర్టు, సుప్రీం కోర్టు జడ్జీల నియామకంలో రిజర్వేషన్లు, జన గణనలో బిసిల కులగణన చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు ఆవుల నరసింహులు, బహుజనసేన నాయకులు గిన్నెలు మనోహర్ రెడ్డి, చంద్రమౌళి, పద్మలత, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.90 వేలు ఆదాయం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి : మండలంలోని శ్రీ యోగ నేలమల్లేశ్వర స్వామి ఆలయానికి రూ.90వేలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇఒ టి.మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవస్థానానికి సంబంధించిన భూములు(మామిడితోట)ను ఫలసాయం కోసం రైతులకు కౌలుకు ఇవ్వడానికై దేవా దాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ పర్యవేక్షణలో బహిరంగ వేలం పాటను నిర్వహించామన్నారు. ఆలయానికి చెందిన మామిడి తోపును పాఠాదారుడు అత్యధికంగా సంవత్సరానికి రూ.90 వేలకు దక్కిం చుకున్నా రన్నారు. కార్యక్రమంలో సర్పంచు రెడ్డప్ప, ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు రెడ్డి మోహన, సహ దేవ, చిన్నరెడ్డప్ప, మహేష్, రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో 45 ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-రాయచోటి : జిల్లాలో ఈనెల 16 నాటికి 49.160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరణ చేశామని జిల్లాలో 45 ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్ 2025-26 సీజన్‌లో, మునుపెన్నడూ లేని విధముగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా ఈనెల16వ తేదీ నాటికి జిల్లాలో 15 రైతుల రైతుల వద్ద నుండి రూ:11,74,426 విలువ గల 49.160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిసేకరించటం జరిగిందని, ఇప్పటివరకు 0.11 కోట్ల రూపాయలను 15 మంది రైతులకు చెల్లించటం జరిగిందిన్నారు. వంద శాతం చెల్లింపులు 24 గంటల్లోపే చెల్లించటం జరిగిందన్నారు.

పేదలకు భరోసా సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-కలికిరి

సామాన్య పేద ప్రజలకు అండగా సిఎం సహాయనిధి ఆదుకుంటుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. అనారోగ్యం, వివిధ ప్రమాదాల కారణంగా గాయపడి ప్రయివేట్ వైద్యశాలల్లో సేవలు పొంది ఎమ్మెల్యే సిఫారస్ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకొన్న 33మందికి రూ.3.54లక్షల చెక్కులను మంగళవారం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫీగా సాగుతున్న కుటుంబాల్లో ఊహించని విధంగా అనారోగ్యం ఎదురైన వారికి సిఎం ఆపన్న హస్తంలా పేదలకు ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. సిఎం కింద చెక్కులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ చూపడంలో తమ వంతు కృషి చేసిన ఎమ్మెల్యే కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కె ఎస్ షాబుద్దీన్, ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ అస్లాంబాషా, టిడిపి సీనియర్‌నాయకుడు రెడ్డప్పరెడ్డి, మల్‌రెడ్డి, అగస్త్యేశ్వర్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యేసురాజు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-రామాపురం

ప్రక ృతి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడంలో ఎఫ్‌ఎంటిలు, ఐసిఆర్‌పిలే కీలకమని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రం రాయచోటిలో ప్రకృతి వ్యవసాయ కార్యాల యంలో ఎసిఎంఎన్ఎఫ్ ఆధ్వ ర్యంలో ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఐసిఆర్‌పిలు విధులు బాధ్య తలు నిర్వ హించి గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతులకు చేరడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. వ్యవసాయ విధానాల ప్రయోజనాలు, రసాయనిక రహిత పంటలను పండించే భూసా రాన్ని కాపా డడం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం రైతుకు ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సుధాకర్‌రెడ్డి పొలంలో పండి ంచిన కూరగా యలను మోడల్ ఎటిఎం మోడల్స్‌ను పరిశీలించారు.కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ రమణనాయక్, మాస్టర్ ట్రైలర్స్ చిన్నరెడ్డయ్య, ఎన్. వెంకటరమణ, మధుకర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-రామాపురం : దేశవ్యాప్తంగా ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండలంలో విజయ వంతం చేయాలని మండల వైద్యాధికారి వినోద్‌కుమార్ కోరారు. స్థానిక ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పల్స్ పోలియో కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 0 నుంచి 5సంవత్సరాల వయసు మధ్య వయసు గల పిల్లలు 3,900మంది ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వెయ్యాలన్నారు. మండల వ్యాప్తంగా 5 రూట్లల్లో 48 బూతులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొని ఐదు సంవత్స రాలకు పిల్లలకు అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు చేయాల్సి ఉంటుం దన్నారు. ఈ సమావేశంలో సిహెచ్‌ఒ, పిహెచ్‌ఎన్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం ఎల్‌హెచ్‌పి, ఎఎన్‌ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-రామాపురం : ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్నని లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ షేక్ మొహమ్మద్, రాయచోటి అధ్యక్షుడు పసుపులేటి శ్యామ్ అన్నారు. మండల పరిధిలోని బండపల్లి పంచాయతీలోని ప్రేమాలయం మంగళవారం వీరబల్లి మండలం సానిపాయికి చెందిన పైడి పరమేశ్వర్ తన తండ్రి వెంకటయ్య నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే తన తండ్రి వర్ధంతినికి వృద్ధులకు అన్నదానం చేయడానికి ఒప్పుకున్న పరమేశ్వర్‌ను అభినందించారు. దాత పరమేశ్వర్ మాట్లాడుతూ జీవితంలో చివరి అంకంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేయాలని లయన్స్‌క్లబ్ క్లబ్ వారు కోరడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, లయన్స్‌క్లబ్ సిబ్బంది, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సీనియర్ నెట్‌బాల్ జట్టు ఎంపికలు

ప్రజాశక్తి - మదనపల్లె టౌన్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీని యర్ బాల, బాలికల నెట్‌బాల్ జట్టు ఎంపికలను బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పట్టణంలోని అంగళ్ళ రోడ్డులో గల విశ్వం స్కూల్(సిబిఎస్‌సి) ప్రాం గణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎంపికలో జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులుమంగసముద్రం నాగరాజు (అడ్వకేట్, తిరుపతి), జిల్లా అసోసియేషన్ కార్యదర్శి డి. శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ క్రీడా ఎంపికల్లో పాల్గొనదలచిన విద్యార్థులు నెట్‌బాల్ అసోసియేషన్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కమిటీగా విశ్వం విద్యాసంస్థల అధినేత ఎం.ప్రభాకర్ రెడ్డి, విశ్వం స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ రోస్లిన్ ప్రియా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను ఎం. నరేంద్ర, పవన్, నవీన్లే పడుతున్నారు. మరిన్ని వివరాలకు జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శిని సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. వివరాలకు 9492074269 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-రామాపురం : మండలంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం రామపురం ఎస్ఐ శివకుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆటోలో కెపాసిటీకు మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఆటోలో పాటలకు ఎక్కువ సౌండ్ పెట్టుకొని ఆటో నడవద్దని, డ్రైవింగ్ లైసెన్సు, ఆటోల రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. పోలీస్ నెంబర్లు లేని ఆటోలు వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిసి నెంబర్ తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హత కలిగిన సంఘాలకు బ్యాంకు రుణాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : మండలంలోని అర్హత కలిగిన మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు పంపిణీ చేసేందుకు సిసిలు సంఘమిత్రలో కృషి చేయాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా తెలిపారు. మంగళవారం కార్యాలయంలో బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్, సిసిలుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలుగు మహిళా సంఘాలకు ఒక్కో సభ్యురాలికి రూ.2 నుంచి రూ.3లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణం పంపిణీ చేయాలన్నారు. మండలంలో అర్హత కలిగిన 46 సంఘాలు ఉన్నట్లు గుర్తించారు. డిసెంబర్ నెల ఆఖరికి 11 కోట్లు మంజూరు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్, ఎపిఎం గంగాధర్, సిసిలు రమణ, ఆదిలక్ష్మి సంఘమిత్రలు పాల్గొన్నారు.

ఎబిసి సెంటర్ ఏర్పాటుకు సన్నాహాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ :మదనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఎబిసి) ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు తీసుకుం టున్నారు. మంగళవారం మదనపల్లి బైపాస్ రోడ్ లోని మున్సిపల్ కంపోస్ట్ యార్డులో ఎబిసి సెంటర్ ఏర్పాటుకు సంబంధించి వసతులను మున్సిపల్ కమిషనర్ ప్రమీల పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై మున్సిపాలిటీ డిఇ శ్రావణి, ఇంజినీరింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎబిసి సెంటర్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ ప్రమీల తెలిపారు.

రాయచోటి సబ్ జైల్లో జడ్జి తనిఖీ

ప్రజాశక్తి- రాయచోటి

కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని సూచనల మేరకు కడప సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మంగళవారం రాయచోటిసబ్ జైలులోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి జైలు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను ఖైదీలకు తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఖైదీలతో మాట్లాడి వారి కేసు, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనం తరం జైలు పరిసరాలను, రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100పై అవగాహన కల్పిం చారు. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయ చోటి సబ్ జైలు సూపరింటెండెంట్ ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలో మంగళవారం ట్రాక్టర్ ఢీ కొని ఓ బాలుడు దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు.. పెద్దమండ్యం మండలం, ముసలికుంట బండ్రేవుకు చెందిన దేవేంద్ర కుమారుడు ఎం.రాము(16) ద్విచక్రవాహనంలో సొంత పనిపై తంబళ్లపల్లికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని గోపిదిన్నె సమీపంలోపి చెవిటివానిపల్లి వద్ద గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బాలుడు వెళ్తున్న బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో రాము సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి మదనపల్లె అర్బన్

లారీ బిల్డింగ్ పనులు చేస్తున్న కార్మికుడికి ప్రమాదం జరిగి ఇనుప మేకు కంటికి తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మంగళవారం జరిగింది. బాధితుడి కథనం మేరకు.. మదనపల్లి బుగ్గకాలువలో నివాస ముం టున్న రెడ్డప్ప కుమారుడు సూరి స్థానిక బసినికొండలో లారీలకు బాడీలు కట్టే పనికి వెళ్తూ జీవనం చేస్తున్నాడు. లారీ బాడీ పనుల్లో మేకులు బిగించే సమ యంలో రివర్స్ వచ్చి ఓ మేకు సూరి కంటికి గుచ్చుకుని తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి పనివారు బాధితుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.